# తగిన శాస్తి

★

రచన :
శ్రీ ఎర్రోజు సత్యం



సింవల్రాయ్ దొరాంటె ఆ ఊరోల్లకు సచ్చినంత బయం. సింవల్రావ్ దొర ఊరోల్లకు సింవంతిరుగ గన్పడ్తడు దొరమాటకెదుర్లేదు. దొరెట్లజెప్తె గట్లే ఇనాలె ఊరోల్లంత.

దొర మీసాల్ దంపుకుంట గడ్లు దెరిశి సూత్తె పెద్దోలె గజ గజ వణుక్తరు ఇంగ సిన్నోల్లైతే నిద్రే పోరు. గసొంటి దొర ఎసొంటి పాడు పనుల్ జేసినా ఊరోల్లంత సూసుకుంటూ కుంటరు గని నోరు దెర్సి మాట్లాడరు. గందుకనే దొరెట్లమున్నట్టు మెసుల్తడు.

బగ్గ దాగినప్పుడు దొరకెట్లైన ఆడ్డి గావాలె. పక్కల పండాలె. లేకుంటె పానం తీత్తాంటడు. బయపెడ్తడు.

ఒకనాడు బగ్గ దాగిండు దొర, షోయి లేకుంటున్నడు. ఆడ్దాని మీద కుతివుట్టింది. ఎంటనే రంగన్ని పిల్సిండు.

“ఒరే రంగా ఇంగరా రా”న్నడు నోరంకర జేసుకుంట. రంగడు రుక్కుంటచ్చిండు. “ఏంది దొరా బాంచె” నన్నడు.

“ఒరే రంగా నాకిప్పుడు పానమంతెట్లో ఉన్నదిరా. వెంటనే పోయ్ పాలేరు రాముని బిడ్డ లచ్చిని పట్టకరారా”న్నడు సీసల్ది దాక్కుంట.

రంగడొక్కసారి ఉలిక్కిపడ్డడు. రంగడు దొరదగ్గర పదేండ్లనుంచి నౌకరుతిరుగ పంజేత్తండు. అందుకే దొర దగ్గర కొంచెం కొంచెం సనువున్నది. ఎప్పుడనోక్కసారి దొరతోటి దైర్యంగ మాట్లాడ్తడు.

“నీ కాంచెన్ దొరా గసొంటి పాడు పనుల్ జేత్తే శేశిగందుకు మీకు. పట్టుకచ్చినందుకు నాకు పాపం దగుల్తది, అద్దు దొరా”న్నడు.

“లంగ గాడ్డికే నిన్ను జూత్తే కడుపంత మసుల్తది. ఏదో పోనియ్యని శెప్పి ఊకుంటె, నాకెదురిచ్చి మాట్లాడ్తాన్ రా బంచెత్. నేం జెప్పిన పంజేయాలె కవద్దాక్” అన్నడు దొర కోపంతోటి.

ఇంగేమెత్తు లేదు దొరానుకున్నడు. ఏమున్న గాని ఇంకోకసారి శెప్ప సూత్తాం అనుకున్నడు రంగడు.

“దొరా నేను నీ మందికోసమే శెప్తాంటె,

నన్నెట్లవత్తె అట్లే దీశి పెడుతున్నవ్. గసొంటి పాపప్పని జెయ్యాలంటె నాకు సేతులత్తలేవ్ దొరా'' న్నడు.

రంగన్ని జూత్తె దొరకొంచెం దయాని ఒచ్చింది. బెదిరించి పంజేయించాలనుకో లేదు. ఏదన్నింత ముట్టజెప్పి పంజేయించాలనుకున్నడు.

'ఒరే రంగా! నాకు బతుకుదెరువు ఒడుపు లేదురా, నీకో మూడ్రూపాయలలోటిత్త దాన్ని దీసుకొని సంబురపడుకుంటూ లచ్చిని పట్టుక రారా. పైసకోసం గడ్డిగరువాల్రా మీది కత్తవ్'' అన్నడు దొర కొంచెం దయ జూసుకుంట.

ఇంగ లాబం లేదనుకున్నడు రంగడు. మీదికైతె సరే అన్నడు. లోపల్నెను దొరకు తగిన శాత్తి జెయ్యాలనుకున్నడు.

పాలేరు రాముని బిడ్డ సక్కొలున్నది. దాన్ని జూసినోడు నోరుదెరిశి అట్లే చూసిపోతడు. లచ్చికి గోపిగాడనే అన్నున్నడు. ఆడు సదువులెంతో ఉషారున్నడు. అన్ని సర్కారోల్లు మెచ్చుకొని రూపాయలిత్తుంటె, పట్నంల పెద్ద సదువు జదువుకుంటున్నడు. దొర బిడ్డ రాణమ్మ గారు గూడా పట్నంలే సదువుకుంటున్నది. గోపిగానికి రాణమ్మకు మనసులు గల్సినయ్. ఎండకాలం తా తిల్లల్లింటి కచ్చిండ్రు.

రంగడు రామునింటికచ్చేవరకు రాముడు లేడు. లచ్చి, గోపిగాడు ఇద్దరే ఉన్నరు. రంగడు గోపన్నతోటి దొంసంగతంత జెప్పిండు. లచ్చి కోపానికచ్చి దొరనోట్లె మన్నువడ; నా అసొంటి బిడ్డ అనికున్నది గదా ఇన్నొత్తుక పోను గసొంటి కోరిక గోరుకుంటడా? ఇని డొడలు దగ్గర వడ అని ఎటువడితె అటు తిట్టింది. ఏడ్చింది. గోపన్న చెల్లెనూకించిండు. దొరకు తగిన బుద్ధిజెప్పాలనుకున్నడు. రంగన్న చెవుల ఏదో జెప్పి రాణమ్మను దోలుకరమ్మన్నడు. రంగడు రాణమ్మను దోలుకచ్చి గోపన్న కప్పజెప్పి దొర దగ్గెకోయిండు.

లచ్చిని రంగడు దోలకత్తడని జెప్పి అల్ల

ఎల్లప్పుడూ "జీబ్రా" బనియన్లనే ఉపయోగించండి!!

Always use Zeebra BANIANS

ఎందుకనగా...

అవి, కరెక్ట్ సైజు, చక్కని అల్లిక, దీర్ఘకాలమన్నిక.

మా తయారింపులు :—

ఫాంటా | రాజా

జీబ్రా | జల్లీట్

: తయారించువారు :

TEL: "ZEEBRA" PHONE: 21686

Zeebra Hosieries

LAKHSMINAGAR MAIN ROAD :: TIRUPUR-638 602

కోసం దొర పిట్టకేసి సూశినట్టు జూత్తుండు. రంగడొక్కడు రాంగనే "ఏదిరా" లచ్చి అన్నడు.


"లచ్చి రాలేదు దొరా నేనోపనికొయ్యి ఓ పని జెయ్యాల్సచ్చింది" అన్నడు ఇశారంగ.

"ఏం పని జేసినవో జెల్దిన జెప్పురా"న్నడు దొర మసులుకొంట.

"ఎట్ల జెప్పాలె దొర నోరత్తలేదు. ఈ పైసనోళ్లు మన్నువడ లావు కరాబుది. తేను నూరూపాయలిత్తె ఆసపడి లచ్చిని దోలత్తా అని ఎల్లగద! ఆడికొయ్యేవరకు లచ్చి, దానన్న గోపిగాడు ఇద్దరే ఉన్నరు. మెల్లగ గోపనికి జెప్పకుంట, లచ్చికేదో శెప్పి తోల్కత్తుంటె గోపిగాడురుకచ్చి, నన్నా-లచ్చిని ఇంటికి వాపసు దోల్క పోయిండు. నన్ను మెత్తగ దన్నిండు. ఏదం జెప్పుమన్నడు. లేకుంటే జేలుకు వట్టిత్తాన్నని. ఇంగ వానికి నీ సంగతి, నా సంగతి అన్ని జెప్పి కాళ్ళమీద వడ్డ. గోపిగాడు లగ్గోలె మండిండు మనిద్దర్ని జంపుతాన్నడు. బగ్గ బతిలాడ్తె గట్లయితె ఇచ్చి పెడ్త లేకుంటె లేదోన్నడు.

ఇంగ తప్పేటట్టు లేదని శెప్పి నువ్వెట్ల జెప్తె గట్ల ఇంటాన్న. నూరూపాయలిత్తె నువ్ లచ్చిని పట్టకపోవచ్చినవు. నేనిన్నూరు రూపాయలిత్త, దొర బిడ్డ రాణమ్మను పట్టుకరమ్మన్నడు. లేకుంటె మనిద్దర్ని జంపుతాన్నడు. నాకు బయమైంది పైసల్ని జూశంగనె ఆశపుట్టింది. పైసకోసం గడ్డి దినాలె అని మీరు జెప్పిన మాటలు యాదికచ్చినయి. ఎంటనే ఇక్కడి కచ్చి, మీకు జెప్పకుంట రాణమ్మగారిని దీసుకపోయి, గోపన్న కప్పజెప్పిన. గోపన్న

With best compliments From:-
K. V. NARAYANAN,
Sole Prop: Meena Scales Co.
Coimbatore.
MEENA



TYPE 207
Manufactures of:-
MEENA PLATFORM SCALES
IN 200, 300, 500 K. G.
Meena Scales Company
475-A, Chetty Street,
Coimbatore-641 001.

నాకిన్నూరు రూపాయలిచ్చి పొమ్మన్నడు. ఇంగ వాళ్ళు అగ్రలకోయ తలుపులేసుకున్నరు. పెళ్లిమన్నా జేసుకోయ్యాని శెప్పి సప్పుడు జెయ్యకుంటచ్చిన దొరా" అన్నడు.

దొర లగ్గోలె మండిపోయిండు. "లంగ లంబిడీకె ఆడు పైస లిచ్చిండని శెప్పి నా బిడ్డను వానికప్పజెప్పుతావురా నిన్నేం జెత్తనో సూడ"నుకుంట మీది మీది కుర్కచ్చుడు మొదలు వెట్టిండు.

రంగడు బాగ దైర్నం దెచ్చుకోని "ఆగు దొరా నా మీదికత్తివాంటె నీ ఆలద్దక్కడి, నువ్ జెప్పినట్లు నేం జేసిన పైస కోసం గడ్డి

దినాలె అన్నవ్ తినవు, నవ్ నూర్ల్రూపాయ లిచ్చి రాముని బిడ్డను దోలుక రమ్మన్నవ్, తోలుకత్తాని పోతె గల్వ లేదు. అల్లిన్నూరు రూపాయలిత్తె నీ బిడ్డను పట్టుక పోయిన. గట్ల గని ఇండ్ల నా తప్పేమున్నది, నవ్ జెప్పిన సదువు నీ కప్పజెప్పిన.

నీ బిడ్డ తీరుగనే మంచి బిడ్డల్ని జూసుకోవాలె దొరా! అన్నాయం అదుకుసుం ఎన్నో రోజులు సాగద్దొరా! గోపన్న నాకన్న జెప్పిండు,

ఇయ్యాల రేపు అందరం సమానమే దొరా! మాకేం దెల్వదని శెప్పి ఇన్నిరోజులు నీ యిట్టమున్నట్టాడిచ్చినవ్, ఇప్పట్నుంచి అట్ల సాగద్దొరా! అన్నాయం జేసెటోల్లను సర్కారోలకు పట్టిత్తె ఆల్లకు తగిన శాస్తి జేత్తరు, మంచి పనులు జేసెటోల్లను మెచ్చుకొని ఇనామిత్తరు,

దొరా ఇంకో సంగతి జెప్పుడు మరిశి పోయిన. మీ అమ్మాయిగోరు గోపన్న ఇద్దరు గల్సి లగ్గం జేసుకుంటరట. అర్రాంగ ఇవాహాలను జేసుకునోల్లకు సర్కారోల్లు మెచ్చుకుంటరట. అడ్డమచ్చెనోల్లకు తగినట్లు బుద్ది జెప్తరట. ఈ సంగతులన్ని గోపన్న నీకు జెప్పుమన్నడు. నన్నే గాని ఆల్లనే గాని ఏమన్నంటివంటె, నిన్నట్ల జెయ్యనోల్ని గట్ల జేత్తం జాగర్త" అన్నడు గట్టిగ.

దొర తెల్ల మొగమేశిండు ఇంగ తన ఆటలు సాగే కాలం పోయిందనుకున్నడు, గోపన్న రంగన్నలు ఇద్దరొక్కటై తనకు తగిన శాస్తి జెసిండ్రనుకున్నడు.

ఇంతలో రాణమ్మ గోపన్నలు పూల దండలేసుకొని మురుసుకుంటచ్చిండ్రు, దొర దగ్గర నిల్సుండి "గిట్లై లగ్గం జేసుకున్నం మమ్ముల్ని దీవించుండ్రి" అన్నరు,

నౌకరు రంగన్న దొరకు నూర్ల్రూపాయలిచ్చిండు, "దొరా నేను పైస కోసం గడ్డి దినేటోన్ని గాను, మంచి కోసం బతుకుతున్న, మనిషి పుడితె మంచి పేరు దెచ్చుకొని పోవాలె గని శెడ్డ పేరు దెచ్చుకొని సత్తె నరకంకు పోతడు.

రాణమ్మ గారి ఇషయంలో గోపన్న గారిషయంలో నేనేమి అన్నాయం జేయలేదు, ఆల్లిద్దరి మనసులు గల్సినయని తెల్సుకొని, ఆల్లిద్దర్ని గలిపిన. గంతేగని నన్నింకో తీరు అనుకోకు దొరా" అన్నడు,

రంగన్న మంచితనం, దైర్నం దల్సుకొంటె దొరకు సిగ్గనిపించింది, తలుకాయె దించుకున్నడు, చేసేది లేక బిడ్డ రాణమ్మను అల్లుడు గోపన్నను దగ్గరికి దీసుకొని సుఖంగా బతుకుండ్రన్నడు.

మీరు బనియన్లు కొనేటప్పుడు
ఈ గుర్తు గమనించి
కొనండి.
ఎందుకనగా :—
♦ అవి చిరకాల మన్నిక
♦ సరైన సైజు
: తయారించువారు:
Geneva Knitters
2-B, Stans Road 4th Street
TIRUPUR - 638 602.